

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శనివారం | 03 | జనవరి | 2026 | పేజీలు: 08

# పుర పోరుకు సన్నద్ధమవ్వాలి

**ప్రజలు మెచ్చే పాలన బీజేపీ లక్ష్యం**

**నా గెలుపుకు కృషి చేశారు**

**మీ గెలుపు కోసం నేను కూడా కష్టపడతాను**

**మున్సిపల్ ఎన్నికల సన్నాహక సభలో ఎంపీ ఈటల రాజేందర్**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిహెచ్ఎంసి పరిధిలోని పూడూర్ – కిష్టాపూర్ పరిధి పూడూర్ లోని తన నివాసంలో మున్సిపాలిటీల్లోని నాయకులతో శుక్రవారం మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ సమావేశం నిర్వహించారు. రాజకీయ నాయకుడికి గెలవడమే అంతిమమని, సుపరిపాలన, ప్రజలు మెచ్చే పాలన అందించడమే బీజేపీ లక్ష్యమన్నారు. మన పరివార క్షేత్రాలు అనేక సమస్యల ..మిగతా 2లో

# అమరుల త్యాగం వెలకట్టలేనిది

**పదేళ్లలో అమరుల కుటుంబాలకు ఒరిగిందేమి లేదు**

**ఉద్యమకారుల చెమట కష్టం మీద బీఆర్ఎస్ పునాదులు**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజం**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** అమర వీరులుగా మారిన తెలంగాణ ఉద్యమకారుల సమాధుల మీద బీఆర్ఎస్ పునాదులు నిర్మించుకొని దశాబ్ద కాలం పాటు రాజ్యమేలినా వారికోసం ఒక్క స్థూపాన్ని నిర్మించలేని పరిస్థితి నెలకొందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో అమరవీరుల స్థూపం నిర్మాణానికి శుక్రవారం ఆయన ..మిగతా 2లో



# సమస్యలను పెండింగ్ పెట్టొద్దు

**ఫిర్యాదులను పరిష్కరించాలి**

**అధికారులు చురుకుగా వ్యవహరించాలి**

**కలెక్టర్ బి.చంద్ర శేఖర్**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** రెవిన్యూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు చురుకుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారి ఆయన శుక్రవారం తన చాంబర్లో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారుల పాత్ర ముఖ్యమని, ముఖ్యంగా ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు ఖచ్చితమైన పరిష్కారం ఉండాలని, తరచు వచ్చే ఫిర్యాదులు తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫిర్యాదులను స్వీకరించడమే కాకుండా, పిర్యాదుదారుకు రాశీదు ఇవ్వాలని,ఫిర్యాదుల రిజిస్టర్లు, అన్ని వివరాలు కచ్చితంగా నిర్వహించాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో అభివృద్ధి, సం క్షేమ పథకాల అమలులో అవసర సమయాలలో రెవెన్యూ అధికారులు పూర్తిగా భాగస్వాములు కావాలని ..మిగతా 2లో

**భూ కొలతలు కొలిచే రోవర్స్‌పై**

# పకడ్బందీగా శిక్షణ పొందాలి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్**





**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** భూ కొలతలు అత్యంత ఖచ్చితత్వంతో కొలిచే రోవర్స్ పరికర పనితీరుపై పకడ్బందీగా శిక్షణ పొందాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్ అన్నారు. తెలంగాణ సిడిఎల్ఎ నిర్దేశించిన మేరకు భూ భారతి చట్టం ప్రకారం భుదార్ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద వనపర్తి జిల్లాలోని 15 మండలాల్లోని 70 గ్రామాల్లో ఎంజైమెంట్ సర్వే ..మిగతా 2లో

**చదువుతో పాటు**

# క్రీడల్లో రాణించాలి

**కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ..మిగతా 2లో

## పుర పోరుకు సన్నద్ధమవ్వాలి

**మొదటి పేజీ తరువాయి...**

మీద కొట్లాడతాయని, వాటిని పరిష్కరించే సత్తా అధికారంలోకి వస్తేనే ఉంటుందన్నారు. అధికారం రాకపోతే మనం గెలిచిన వారి ఇంటి ముందు కాపలాకాయాల్సిందేనని, మస్కా కొట్టి పని చేయించుకునే పరిస్థితి పోవాలంటే మనం గెలవాలన్నారు. నా 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపీపీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఛైర్మన్, నీటి సంఘాల చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు ఏదీ ఓడిపోలేదన్నారు. మన కొట్లాట వల్ల జిహెచ్ఎంసిలో మన కార్పొరేటర్స్ కి 300 కోట్ల నిధులు వచ్చాయని గుర్తు చేశారు. బీజేపీ లెటర్ ప్యాడ్ మీద లెటర్ పెడితే కోట్ల నిధులు వచ్చాయన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేయడం నుండి నేను మీకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, నందారెడ్డి, చంద్రారెడ్డి, శోభమ్మ, రామోజీ, సురేష్, మోహన్ రెడ్డి, సుధాకర్, లక్ష్మమ్మ, శైలజ, వెంకటరెడ్డి, శ్రీనివాస్, పావని తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పెండింగ్ పెట్టొద్దు



**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు. ప్రతినెల తప్పనిసరిగా తహసిల్దార్ ల సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతి, పౌరసరఫరాలు తదితర అంశాలపై సమీక్షించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ అశోక్ రెడ్డి,దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



**మొదటి పేజీ తరువాయి...**

గురుకుల పాఠశాల/కళాశాలలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత చలి తీవ్రత దృష్ట్యా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దుప్పట్లు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రపంచ విఖ్యాత ఫుట్ బాల్ ఆటగాడు మెస్సి తో కలిసి ఆడిన ఫుట్ బాల్ పోటీలో పాల్గొన్న గురుకుల పాఠశాల విద్యార్థినిని అభినందించారు. విద్యార్థులకు అందించవలసిన దుస్తులు, కాస్మోటిక్ చార్జీల వివరాలు తెలుసుకొని విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని తెలిపారు. చలి తీవ్రత దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి సారించాలని, విద్యార్థినులను వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని, అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థినులు చదువులో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఆసిఫాబాద్ ఇన్చార్జ్ ఎడిఎ మిలింద్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగం వెలకట్టలేనిది

**మొదటి పేజీ తరువాయి...**



భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరులు, ఇప్పుడున్న ఉద్యమకారులు నిజమైన తెలంగాణను ఆకాంక్షించిన వ్యక్తులని ప్రశంసించారు. అలాంటి వ్యక్తులకు బీఆర్ఎస్ హయాంలో కనీస గౌరవం దక్కలేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాగో అమరవీరులకు సరైన గౌరవం దక్కలేదని, ప్రస్తుత ప్రభుత్వమైన వారి కుటుంబాలకు అండగా ఉండాలని కోరుకుంటున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అమరవీరుల స్థూపం ప్రతిపాదనను తన వద్దకు తెచ్చినప్పుడు తాను వెన్నంటి ఉంటానని హామీ ఇచ్చానని, ప్రస్తుతం దీనిని వీలైనంత త్వరగా పూర్తి చేయడమే లక్ష్యమని వెల్లడించారు. ఎలాంటి కార్యక్రమాలైనా జరుపుకునేందుకు వీలుగా ఈ స్థూపం వద్ద ఒక వేదిక కూడా నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో షాద్ నగర్ టిజెఎసి ఛైర్మన్ జనార్ధన్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి వెంకట్ రాంరెడ్డి, టిజెఎసి నేత షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్, తెలంగాణ ఉద్యమ కారులు మంగులాల్ నాయక్, ఎమ్మె సతయ్య, టీజేఏసీ నేతలు రామరావు, ఎం వెంకట్ రెడ్డి, నక్క బాలరాజు, తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ కో కన్వీనర్ జాంగారి రవి, టిజెఎసి రాష్ట్ర నేత శ్రీనివాస్ రాజు, సంఘాల నేతలు తిరుమలయ్య, హెల్త్ శ్రీనివాస్, సత్యం, పులి మామిడి విరంజయ్య గౌడ్, అర్జునప్ప, బాధేపల్లి సిద్దార్థ, టెలిఫోన్ వెంకటయ్య, రవీంద్రనాథ్,గొర్ల రాము, మేకల వెంకటేష్, అన్నారం బాలు నాయక్, అదెట్ల రాజు, మందారం నర్సింహులు, నర్సింహులు, కృష్ణ, సోలిపుర్ శివ, తెలంగాణ అమరుడు పాపకంటి శేఖర్ సోదరుడు కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నేతలు రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, బాలరాజు గౌడ్, అగ్గనూర్ బస్వం, జాకారం చంద్ర శేఖర్, మురళీ మోహన్ అప్పీ, లింగారెడ్డి గూడ అశోక్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

### కూకట్ పల్లి పోలీసులు




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:** జాతీయ రహదారి భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీసులు. కూకట్ పల్లి ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప, శ్రీహర్ష ఫౌండేషన్ హిమబిందు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డిసిపి వీరన్న,ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య పాల్గొన్నారు. దీనిలో భాగంగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రహదారిపై హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందించడంతోపాటు పువ్వులను అందజేశారు. నిబంధనలను అతిక్రమించి హెల్మెట్ వాడకుండా వెళ్తున్న వారిని గుర్తించి హెల్మెట్లను అందజేయడంతో పాటు వాటి ఉపయోగాలను వారికి తెలిపారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులతోపాటు,సాయి హర్ష ఫౌండేషన్, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అడిషనల్ డిసిపి వీరన్న తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా సంతోషంగా ఇంటికి చేరుకోవాలని కోరారు.

## భూ కొలతలు కొలిచే రోవర్స్‌పై పకడ్బందీగా శిక్షణ పొందాలి

**మొదటి పేజీ తరువాయి...**



నిర్వహించేందుకు రోవర్స్ యంత్రాలను పంపడం జరిగింది. జనవరి, 1, 2వ తేదీల్లో రెండు రోజుల పాటు జిల్లాలోని 10 మంది సర్వేయర్లను పోలీస్ పరేడ్ మైదానం లో చంద్రకాంత్ ట్రైనర్ శిక్షణ ఇవ్వగా శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రివర్స్ యంత్రాన్ని ఉపయోగించి భూ కొలతలు ఏవిధంగా చేయాలి ఎలాంటి ప్రామాణికలు తీసుకోవాలి అనే అంశాలను బాగా నేర్చుకోవాలని ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాకు (3) రోవర్స్ యంత్రాలు రావడం జరిగిందని అత్యంత ఖచ్చితరవంతో కొలిచే రోవర్స్ యంత్రాలను ఎలా ఉపయోగించాలో తరువాత కాలంలో లైసెన్స్ పొందిన సర్వేయర్లకు సైతం శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. భూభారతి కింద వనపర్తి జిల్లాలోని 70 గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంజైమెంట్ సర్వే చేసి భుదార్ నెంబరు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎ.డి.సర్వే ల్యాండ్ పి. శ్రీనివాస్, ఎస్.డి.యం శిల్ప, సర్వేయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# విధులను సమర్ధవంతంగా చేపట్టాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీకి మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల ,ఆసిఫాబాద్ మున్సిపల్ మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణలో అవసరమైన వాహనాలు సమకూర్చేందుకు జిల్లా రవాణా అధికారి, ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి జిల్లా ఉద్యానవన అధికారి అబ్దుల్ నదీమ్ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికల పరిశీలకులకు జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ కు డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మీడియా కమ్యూనికేషన్ కు జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతిరోజు నివేదికలు సమర్పించే నోడల్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు వ్యవహరించాలని తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ప్రదేశాలు, పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ముసాయిదా ఓటరు జాబితా సవరణలో భాగంగా వార్డుకు సంబంధించిన ఓటరు అదే వార్డులో ఉండే విధంగా ఫోటో ఓటరు జాబితా రూపొందించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, స్వీకరణ కేంద్రాలను గుర్తించాలని, ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అవసరమైన ఏర్పాట్లపై నివేదిక సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ ఫీల్డ్ అసిస్టెంట్లు

# హైదరాబాదులో ధర్నా

**చిట్యాల , అక్షిత న్యూస్:** చిట్యాల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో  ఈనెల 3న జరగబోయే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ లో యూనియన్ జిల్లా కార్యదర్శి చేకూరు మల్లేష్ పిలుపునివ్వడం జరిగింది .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు శతాబ్దాల క్రితం యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన గొప్ప చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో 20 సంవత్సరాలుగా మన విలువైన సమయాన్ని మన విజ్ఞానాన్ని మన వయసు రేచించి పారదర్శకంగా పనిచేసుకుంటూ వచ్చాము అని పేర్కొన్నారు.

ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షుడు మర్రి రమేష్ మాట్లాడుతూ 2005లో మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని అమలు చేసి అప్పటి యూపీఏ ప్రభుత్వం పేద ప్రజల కోసం పార్లమెంట్లో ఆమోదించి ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం మన సంక్షేమం పైన పెద్దగా దృష్టి పెట్టలేదు వైయస్ రాజశేఖర్ రెడ్డి  ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మన సంక్షేమం కోసం మొదటి అడుగు మనకోసం ఒక పాలసీ రూపొందించి సర్కులర్ 666 ప్రకారం జారీ చేయడం జరిగింది నేటి వరకు మన వ్యవస్థ బ్రతికే ఉందంటే దానికి కారణం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే

గత ప్రభుత్వంలో మన బ్రతుకులు మాత్రం నిరంకుశంగా వివరించి రాష్ట్రంలో మెటీరియల్ కాంపోనెంట్ ఎక్కువగా జనరేట్ చేయాలని ఒక విషపూరితమైన ఆలోచనతో జీవో నెంబర్ 479 అనే రిలేటెడ్ సర్కిల్ జారీ చేస్తూ మన వ్యవస్థ నిర్వీర్యం చేస్తూ వచ్చింది

ఇలాంటి సందర్భంలోనే మన ప్రభుత్వం



మారాలి ప్రజా ప్రభుత్వం రావాలి అనే తెలంగాణ రాష్ట్రంలో బలంగా కోరుకున్న ఉద్యోగస్తులు ఎవరైనా ఉన్నారంటే అది కేవలం మన ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రమే అనుకుంటూ ప్రభుత్వం ఏర్పాటైన ఈ రెండు సంవత్సరాలఎఔజఅ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి నాయకత్వంలో ఫీల్డ్ అసిస్టెంట్లు రాష్ట్ర కమిటీ మంత్రులను ప్రభుత్వ పెద్దలను కలుస్తూ అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో డాక్టర్ సంజీవరెడ్డి చొరవతో గత జులై 30వ తేదీన ప్రభుత్వ గౌరవ మంత్రి సీతక్క సమక్షంలో మన సమస్యల పైన విస్తృతంగా చర్చలు జరిపి మన సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడం జరిగింది . ఇలాంటి దారుణంలోనే కేంద్ర ప్రభుత్వం గుదిబండగా ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ పూర్తిగా ఈ చట్టంలో ఉన్న విధివిధానాలను అనేకంగా మార్పు చేయటం జరిగింది .

కాబట్టి ఉపాధి హామీ ఉద్యోగస్తులు మరియు కూలీలు రైతులు ఇందులో పనిచేస్తున్న సిబ్బంది అయినా మనకు భవిష్యత్తులో కూడా ప్రశ్నార్ధకంగా మారే అవకాశాలున్నాయి కాబట్టి అందరూ ఈ ధర్నాను జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాను అని మాట్లాడడం జరిగింది .

ఈ కార్యక్రమంలో మండల నాయకులు జోగు లింగస్వామి, వీరమల్ల ఉషారాణి, గంజి అనిత ,స్వప్న రాధా ,చాంద్ పాషా, పెరక రమేష్ ,శివ ,మంజుల ,శోభారాణి ,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

**ఇచ్చిన హామీని నెరవేస్తున్న సర్పంచ్**

**బోగారం గ్రామంలో అభివృద్ధి బాటలో సర్పంచ్ కునూరు సాయి కుమార్ గౌడ్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సర్పంచ్‌గా కునూరు సాయికుమార్ గౌడ్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్టేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మన ఊరు ? మన బడి” అన్న భావన ప్రతి గ్రామస్తుడిలో ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదేనని స్పష్టం చేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో పాఠశాల సమగ్ర అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో పాఠశాల ప్రాంగణంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటు ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, విలువలు పెంపొందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముస్కు వెంకట్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్, ఉప సర్పంచ్ బైకాని ఉమా మహేష్, వార్డు సభ్యులు గోగు ప్రమీల రమేష్, మేడి ఆంజనేయులు దేవి, నేరటి మానస సురేష్, కదారి పావని పాపయ్య, గోగు సురేష్, వనం అండాలు యాదగిరి పాల్గొన్నారు. అలాగే పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ అంతటి ధనమ్మ మల్లేశం,, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** పారుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దయ్యాల మాధవి శ్రీనివాస్ ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది,ప్రతి శుక్రవారం నాడు డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సర్పంచ్ మాధవి మాట్లాడుతూ నీళ్లు నిల్వ ఉంటే మురికి నీటి వలన దోమలు చేరి గ్రామంలో ఉన్న వారు అనారోగ్య బారిన పడకుండా ముందు జార్గతులు తీసుకోవడమే ఈ డ్రైడే యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తవిటి మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి పృధ్వి, మల్లారెడ్డి, శ్రీను,నరేష్,కావ్య, కవిత,ఆగయ్య,సుజాత గ్రామ ప్రజలు..ప్రజా ప్రతినిధులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మన ప్రియతమా నేత ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు,బీర్ల ఐలయ్య స్ఫూర్తితో,ఆత్మకూర్ గ్రామ కాంగ్రెస్ పెద్దల సహకారంతో నూతనంగా స్థాపించబడిన బాబీ ఫౌండేషన్ అధ్వర్యంలో ఇందిరా నగర్ కాలనీ లో వేముల సాలమ్మ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందారు..బాబీ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ కూరెళ్ల అనిత12వ వార్డు మెంబర్ కూరెళ్ళ అనిల్ వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలుపుతు 5000/-ఆర్దిక సహాయం అందజేశారు,ఈ కార్యక్రము లో బాబీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఉగ్గే నరేష్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం,ఎద్దు వెంకటేశ్వర్లు, ఎలగందుల శ్రీనివాస్,మాజీ వార్డ్ మెంబర్ వేముల లావణ్య,గుండెగాని కిరణ్, గట్టు శ్రీను,నాగేయ్య, వెంకటేష్,నరసింహ,మజీద్ గట్టు శేఖర్ తదితరులు పాల్గొన్నారు,

## పథకాల అమలులో సర్పంచ్‌ల పాత్ర కీలకం

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి





**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలులో సర్పంచ్ ల పాత్ర ఎంతో కీలకమని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసి గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. నల్గొండ మండలంలో వివిధ గ్రామాల నుంచి ఇటీవల గెలుపొందిన పలువురు నూతన సర్పంచ్ లు శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పీటీసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ లను కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మల మాట్లాడుతూ నూతనంగా సర్పంచులుగా గెలుపొందిన వారంతా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బాధ్యతగా పనిచేయాలని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో అర్హులైన వారికి అందే విధంగా చూడాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీల పాలకవర్గాల పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ లను సన్మానించారు.

# ఎమ్మెల్యే కృషితోనే ఐఐఐటి కళాశాల

### మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధియే లక్ష్యంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తమ ఆత్మీయ కానుకగా వీరన్న పేట, కుమ్మరి వాడి, బోయపల్లి, అప్పన్నపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఉచితంగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యేకి విద్యపై ఉన్న ప్రత్యేక దృష్టి, చిత్తశుద్ధి వల్లనే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఎమ్మెల్యే తన స్వంత నిధులతో ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుపై ఎమ్మెల్యే పెట్టుకున్న నమ్మకానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అదేవిధంగా, ఎమ్మెల్యే నిరంతర కృషి ఫలితంగా నియోజకవర్గంలో ఐఐఐటి కళాశాల, లా కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు స్థాపించబడినట్లు గుర్తు చేశారు. ఈ విద్యాసంస్థలు మన ప్రాంతంలోని విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గం చూపుతున్నాయని పేర్కొన్నారు. మన నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఐఐఐటి వంటి ప్రతిష్ఠాత్మక కళాశాలల్లో సీట్లు సాధించి రాష్ట్రానికి, జిల్లాకు గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి, తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శాంతన్న యాదవ్, జాజి మెగ్గ నర్సింహులు, మోతిలాల్, శరత్, నాయకులు లీడర్ రఘు, డీలర్ రఘు, అబ్దుల్ హక్, రామాంజనేయులు, దేవేందర్ నాయక్, గుమాల్ శ్రీనివాసులు, పాలమూరు శ్రీనివాసులు, సామె కుర్మయ్య, కమాల్ సత్యనారాయణ, సామె రామకృష్ణ, సామె గోవింద్, ఈటె ఆంజనేయులు, మెరుగు బచ్చన్న, మెరుగు రవి, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఎరువుల పంపిణీ తీరు

## పరిశీలించిన జిల్లా కలెక్టర్



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఉదయం నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ఎరువుల పంపిణీ కేంద్రాన్ని, అలాగే చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలోని ఎరువుల పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా సొసైటీలో యూరియా నిల్వలు, యూరియా టోకెన్ల పంపిణీ విధానం, రైతులకు ఎరువుల పంపిణీ జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. అక్కడున్న రైతులతో నేరుగా మాట్లాడారు.

యూరియా పంపిణీ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు సౌకర్యంగా యూరియా పొందేందుకు ఎక్కువ సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి రైతు తన పంట విస్తీర్ణం ఆధారంగా మాత్రమే ఎకరానికి ఒక్క బ్యాగ్ యూరియా తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం మొక్కజొన్న పంట వేసిన రైతులు మాత్రమే యూరియా తీసుకోవాలని తెలియజేశారు.

ఈ రోజు నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 430 బస్తాలు, రామవరం గ్రామంలో 420 బస్తాలు, బంజీపేట్‌లో 170 బస్తాలు, చెంద్రాయపల్లిలో 170 బస్తాలు, జగన్నాథపల్లిలో 80 బస్తాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో 444 బస్తాలు, జల్లి గ్రామంలో 444 బస్తాలు, అక్కలచెడ్ గ్రామంలో 444 బస్తాల యూరియా పంపిణీ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు

గోడౌన్‌లో ప్రస్తుతం 5,500 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, అర్హులైన ప్రతి రైతుకు యూరియా అందేలా పంపిణీ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ మైనింగ్‌ను అరికట్టే

## విధంగా చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్





**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో అక్రమ మైనింగ్ అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టేందుకు కావాల్సిన అన్ని చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ సూచన మేరకు జిల్లాలో అక్రమ మైనింగ్ ను సీసీ కెమెరాల ద్వారా అరికట్టేందుకు కీలకమైన మార్గాలను గుర్తించాలని పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖ అధికారులకు సూచించారు. సంబంధిత కీలకమైన పాయింట్లను ప్రభుత్వానికి నివేదించిన తర్వాత ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ మైనింగ్ పై పర్యవేక్షణ కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి పోలీస్, ఇరిగేషన్, రవాణా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని అక్రమ మైనింగ్ రవాణాను అరికట్టేందుకు సీసీ కెమెరాల అమర్చుటకు కీలకమైన ప్రాంతాలను గుర్తించి మైనింగ్ శాఖకు నివేదించాలని సూచించారు. సమావేశంలో మైనింగ్ శాఖ ఏడి గోవిందరాజులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సిఐ కృష్ణయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్జర్వేషన్ జోన్ భూములను ఆర్1 జోన్‌గా మార్చాలి

**బండారు దత్తాత్రేయతో నూతన్ కల్ గ్రామ రైతుల సమావేశం**

**సరైన మాస్టర్ ప్లాన్ లేకుండా మున్సిపాలిటీలు, కార్పోరేషన్ ల ఏర్పాటు**

**చాలా మంది రైతులకు రుణమాఫీ జరగలేదు**

**హెచ్ఎండిఎ విస్తీర్ణాన్ని మరింత పెంచాలి**

**హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**



మేడ్చల్, అక్షిత ప్రతినిధి : చాలా గ్రామాల్లో రైతుల భూములలో రైతులు ఇండ్లు కట్టుకోలేకపోతున్నారని, దానికి ముఖ్య కారణం ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ లేకుండా నిర్ణయాలు తీసుకోవడమేనని హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా ఎల్లంపేట్ మున్సిపల్ నూతన్ కల్ గ్రామంలో హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ లో తమ భూములను కన్జర్వేషన్, పబ్లిక్, సెమి పబ్లిక్ జోన్ నుండి రెసిడెన్సియల్ జోన్ (నివాస స్థలం) గా మార్చాలని కోరుతూ రైతులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన్ కల్ గ్రామంలోని రైతులు వారి సమస్యలను బండారు దత్తాత్రేయ దృష్టికి తీసుకువచ్చారు. దత్తాత్రేయ స్పందిస్తూ రైతులనుద్దేశించి మాట్లాడారు. ఒక నగరాన్ని నిర్మించాలంటే దానికి కావాల్సిన మాస్టర్ ప్లాన్ సరిగా లేకుంటే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. నూతన్ కల్ గ్రామంలోని రైతుల భూములు రెసిడెన్సియల్ జోన్ లోకి రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఎలాంటి మాస్టర్ ప్లాన్ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలను, కార్పోరేషన్ లను ఏర్పాటు చేసిందన్నారు. రైతుల భూములను సరైన విధంగా గుర్తించి రైతుల వ్యవసాయ భూములు ఏ ఏ పరిధిలోకి రావాలో గుర్తించాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. డబ్బులు చెల్లిచే స్థితిలో లేని రైతులు తమ భూములను భూ మార్పిడి చేయించుకోలేక అత్యధికంగా రైతులు వారి భూముల్లోనే ఇండ్లు కట్టుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి రైతుల భూములను రెసిడెన్సియల్ జోన్ గా మార్చాలని డిమాండ్ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు కోసం రైతుల భూములను వాడుకున్నారని, రింగ్ రోడ్డు కోసం భూములిచ్చిన రైతులు అభివృద్ధి చెందలేదన్నారు. బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు భవనాలు, కంపెనీలు నిర్మించి అభివృద్ధి చెందారన్నారు. రింగ్ రోడ్డు కోసం స్థలాలు ఇచ్చిన రైతుల భూములకు పోవడానికి సరైన రోడ్లు కూడా లేవన్నారు. హెచ్ఎండిఎ విస్తీర్ణాన్ని మరింత పెంచి రైతుల భూములకు ధరలు వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నానన్నారు. నూతన్ కల్ గ్రామంలోని రైతులకు చాలామందికి రుణమాఫీ జరగలేదని రైతులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించకుండా రైతులతో కలిసి తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. డబిల్ పూర్ పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ సురేష్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, మల్లారెడ్డి, నూతన్ కల్ మాజీ సర్పంచ్ లు బలరాం రెడ్డి, అశోక్, రిటైర్డ్ ఐఎఎస్ గోనె నిర్మలా, మాజీ కో ఆప్షన్ సభ్యులు యూనిస్ పాషా, నాయకులు జీవన్, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

# తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోండి

**రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డికి ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**



వరంగల్, అక్షిత బ్యూరో: గత కొంతకాలంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రాజకీయ కక్షలతో అమాయకులపై రాజకీయ ఒత్తిళ్లతో కేసులు పెట్టిన పోలీసు అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు.

గత సంవత్సరం మార్చి మాసంలో కిలా వరంగల్ లో జరిగిన గౌరెల దహనం ఘటనపై పోలీసులు ఇంతవరకు చర్య తీసుకోలేదని, నిందితులను కనిపెట్టి అరెస్టు చేయలేదని, అలాగే 2023 డిసెంబర్ నుంచి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మూడు పోలీస్ స్టేషన్ల ఇంతసార్గంజ్, మట్టేవాడ, మిల్స్ కాలనీ స్టేషన్లలో కొందరు ప్రముఖులపై సామాన్య జనాలపై అక్రమంగా నమోదు చేసిన ఎస్సీ ఎస్టీ ఇతర కేసులపై పునః విచారణ చేయాలని, అలాగే తప్పుడు కేసులు పెట్టిన పోలీసు అధికారులపై తగు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందించారు.

అలాగే పోలీసులు తమ విధుల్లో పారదర్శకత ప్రదర్శించాలని, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, న్యాయబద్ధంగా,ధర్మబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆ విధంగా పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి నీ కోరినారు.

అలాగే, కొద్ది రోజుల క్రితం తప్పుడు కేసులు నమోదు చేసిన పోలీసు అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకున్నందుకు గాను, బాధితుల పక్షాన వరంగల్ నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. డిజిపి తీసుకున్న ఈ శాఖ పరమైన చర్యల వల్ల ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగిందని, సామాన్య ప్రజలు కూడా తమ ఫిర్యాదులపై న్యాయం జరుగుతుందని భరోసా ఏర్పడిందని ఎమ్మెల్సీ బస్వరాజు డిజిపి కి తెలిపారు.

## చలి నుంచి రక్షణకు దుప్పట్లు

**దుప్పట్లు పంపిణీ చేసిన రైల్వే కాంట్రాక్టర్**



కాజీపేట్,అక్షిత ప్రతినిధి : నూతన సంవత్సరం సందర్భంగా రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో రైల్వే కాంట్రాక్టర్ పి.సురేష్ బాబు సుమారు 100 మంది పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ డి.ఎం.ఈ వెంకట్ కుమార్ విచ్చేసినారు. ఈ సందర్భం మాట్లాడుతూ సామాజిక, సేవ కార్యక్రమంలో ముందు ఉండే సురేష్ ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సంతోష్ కుమార్ ,ఇన్స్పెక్టరు ఆఫ్ వర్క్స్ విజయ్ కుమార్,బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, ధనం, అబ్జల్ మరియు యూత్ సభ్యులు రాజేష్, ప్రదీప్, సురేష్, సాయి ప్రదీప్, శ్యామ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరస్థుల కదలికలపై నిఘా పెట్టండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





వరంగల్, అక్షిత బ్యూరో: గతంలో చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగలపై నిఘా పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిసిఎస్ పోలీసులకు పిలుపునిచ్చారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సిటీ క్రైమ్ స్టేషన్ ను శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీల కోసం సిసి ఎస్ కు చేరుకున్న సిపికి అధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు.

పోలీస్ స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించిన అనంతరం సీపీ పాత నేరస్తుల ఫోటోలను పరిశీలించి, స్టేషన్ రికార్డులను పరిశీలించి, చోరీల నివారణకు తీసుకుంటున్న చర్యలను సీపీ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, చోరీల నియంత్రణ కోసం చేపట్టాల్సిన ముందస్తు చర్యలను అధికారులు సూచించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ చోరీ కేసుల్లో జైలు కి తిరిగి విడుదలయిన నిందితుల సమాచారం సేకరించాలని, ఇతర రాష్ట్రాల్లో చోరీ కేసుల్లో పట్టుబడిన నిందితుల వివరాలను అందుబాటులో వుంచుకోవాలని సీపీ తెలియజేసారు. ఈ తనిఖీల్లో క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్లు రాఘవేందర్, రామకృష్ణతో ఎస్. ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి రద్దుకు కేంద్రం కుట్ర

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు మార్పుకు కేంద్రం కుట్ర చేస్తున్నదని మధ్యతరగతి జీవితాలు చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మండల సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ప్రధానమంత్రి మోది నిర్వీర్యం చేసేందుకు కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకునేందుకు సంఘటితంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వాల ధ్యేయమని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు రైతులకు విద్యుత్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారన్నారు. నిరుపేదలకు రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు. పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతుబంధు డబ్బులు ఇవ్వాలన్నారు. పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని త్వరలోనే చేపడతామన్నారు. ఈనెల 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయీద్. సిపిఐ మిర్యాలగూడ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం. దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ నాయకులు వలపట్ల వెంకన్న. మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి యర్రబోతు పద్మ. బంటు రాజేశ్వరి. ఎస్కే షమీం పాల్గొన్నారు.

## 5,6,7 న వరంగల్ లో జరిగే పిడిఎస్ యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) రాష్ట్ర 23వ మహాసభలను జనవరి 5,6,7న వరంగల్ లో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్ పిలుపునిచ్చారు.

మిర్యాలగూడలోని సంక్షేమ హాస్టల్స్ లో పిడిఎస్ యు మహాసభలను విజయవంతం చేయాలనీ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇందూరు సాగర్ మాట్లాడుతూ పిడిఎస్ యూ విద్యార్థి సమస్యల పరిష్కారంకై అహర్నిశలు కొట్లాడుతుందన్నారు. రాష్ట్రంలో 1972లో ఉస్మానియా యూనివర్సిటీలో జార్జిరెడ్డి నాయకత్వంలో పిడిఎస్ యూ ఆవిర్భావం జరిగిందని, నాటి నుండి నేటి వరకు విద్యార్థి హక్కుల కోసం, సామాజిక, రాజకీయ పరిణామాలపై అలుపెరుగనిపోరాటం చేస్తుందన్నారు. అనేక నిర్భందాలు, అరెస్టులు, చిత్రహింసలను ఎదుర్కొని మొక్కవోణీ ధైర్యంతో బలమైన సంస్థగా దేశవ్యాప్తంగా నిర్మాణం చెందిందన్నారు. జేసీఎస్ ప్రసాద్, శ్రీహరి, రంగవల్లి, సాంబయ్య, వరహాలు, కోలా శంకర్, మారోజు వీరన్న, రంగవల్లి, లాంటి అనేక మందిని రాజ్యం, కిరాయి గుండాలచే హత్య చేయబడినా పిడిఎస్ యూ నిర్మాణం ఆగలేదన్నారు. 50 ఏండ్ల పిడిఎస్ యు ఉద్యమ ప్రస్థానంలో అనేక విజయాలను సాధించిందన్నారు. గత ఉద్యమాలను సమీక్షించుకోని భవిష్యత్ పోరాట కర్తవ్యలను రూపొందించుకోవడానికి మహాసభలు నిర్వహిస్తున్నామని, సభలకు ముఖ్యవక్తలుగా పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి, ప్రో. కాత్యాయనీ విద్మహే. ప్రొఫెసర్ లక్ష్మినారాయణ, మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు జీవన్ కుమార్, పిడిఎస్ యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రదీప్, పిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి. సంధ్యలు హాజరువుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్ యూ దారవత్ రవి, వాంకుడోత్ సైదా, దీరావత్ సురేష్ నాయక్, ప్రవీణ్, మదూకర్, లోకేష్ లు పాల్గొన్నారు.

# శబ్దం నుంచి నిశ్శబ్దం వరకు...

### వినూత్న కార్యశాలకు వేదిక కానున్న గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ

### పరిశ్రమ సంసిద్ధతపై విద్యార్థులకు అవగాహన

GITAM

DEEMED TO BE UNIVERSITY

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సంసిద్ధం చేసే లక్ష్యంతో,'శబ్దం నుంచి నిశ్శబ్దం వరకు ? విజయం నుంచి ఆత్మపరిశీలన వైపు ఒక ప్రయాణం' పేరిట ఈనెల 9న (శుక్రవారం) ఒకరోజు కార్యశాలను నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని కార్యశాల సమన్వయకర్త డాక్టర్ శ్రీకాంత్ గటాడి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రిన్స్ టన్ క్రోమాటోగ్రఫీ ఇంక్,స్వాస్థ్య హబ్ లతో కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యశాలలో టారో హీలర్,సంఖ్యాశాస్త్ర నిపుణురాలు,జీవిత లక్ష్యం,మనస్తత్వ కోచ్,ఎనర్జీ వెల్నెస్ మెంటార్ లిప్పీ భల్లాతో పాటు ప్రిన్స్ టన్ క్రోమాటోగ్రఫీ ఇంక్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ కుమార్ కొట్టాక్కి ప్రధాన వక్తలుగా పాల్గొంటారని తెలియజేశారు. స్వీయ-అవగాహనతో కూడిన శాస్త్రీయ ఆలోచన, అంతర్గత సమతుల్యత దృష్టి, ఉత్పాదకత,నిర్ణయం తీసుకోవడం,వృత్తిపరమైన నైపుణ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడానికి ఫార్మసీ విద్యార్థులకు ఈ కార్యశాల సహాయపడనుందన్నారు. అనుభవపూర్వక కార్యకలాపాల ద్వారా,మానసిక దృష్టి,శ్వాస నియంత్రణ, శక్తి అవగాహన, చేతన చర్య వంటి భావనలను ఇందులో పాల్గొన్నవారు అన్వేషించడంతో పాటు ఔషధాలలో సమతుల్యతను పునరుద్ధరించడం,మనస్సులో సమతుల్యతను కాపాడుకోవడం మధ్య సారూప్యాలను గుర్తిస్తారని తెలిపారు. కీలకమైన కార్యకలాపాలైన భావోద్వేగ భారాన్ని గుర్తించడం,శ్వాస ద్వారా దృష్టిని నియంత్రించడం,వ్యక్తిగత శక్తి నమూనాలను అర్థం చేసుకోవడం,ప్రతిచర్య నుంచి బుద్ధిపూర్వక ప్రతిస్పందనలకు మారడానికి విద్యార్థులకు వీలు కల్పించనున్నారు. ఫార్మా ఫ్రేమ్ వర్కును సాధన,సంపూర్ణ ఆరోగ్యం,చర్య,పునరావృత సాధన,శ్వాస మీద ధ్యాస, లక్ష్యానికి అనుగుణంగా పనిచేయడం వంటివన్నీ వివరిస్తారని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులంతా,ఏకాగ్రతను పెంపొందించడానికి, పరధ్యానాలను నియంత్రించడానికి,నిర్ణయాలపై శక్తి ప్రభావాలను గుర్తించడానికి, తార్కిక తార్కికతను స్వీయ-అవగాహనతో అనుసంధానించడానికి తగిన నైపుణ్యాలను పొందనున్నట్టు ఆయన వెల్లడించారు.

# మూసీ ప్రక్షాళన ఏమైంది..?

### ఆర్భాటం తప్ప ఆచరణలో ఏది..?

### ఎండి జహంగీర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



**వలిగొండ /అక్షిత న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్భాటంగా ప్రకటించిన మూసీ ప్రక్షాళన ఏమైందో సమాధానం చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో కూర శ్రీనివాస్ అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన చేసి జిల్లాలో 8 మండలాల్లో 10 లక్షల ఎకరాలతో పాటు ఈ ప్రాంత ప్రజలకు విషపు నీటి నుండి విముక్తి కల్పిస్తామని ముఖ్యమంత్రి గొప్ప మాటలు చెప్పిన అవి ఆర్భాటానికి తప్ప ఆచరణకు నోచుకోకపోవడం లేదని ఆయన అన్నారు జిల్లాలో మూసీ విషపు నీటికి ప్రత్యామ్నాయంగా అవకాశం ఉన్న బస్వాపురం ప్రాజెక్టు పనులను పూర్తి చేసి తాగు,సాగునీరు అందించడానికి అవకాశం ఉందని ప్రభుత్వ మాత్రం గత రెండు సంవత్సరాలుగా కేవలం 500 కోట్లు కేటాయించడానికి ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు భువనగిరి శాసనసభ్యులు కుటుంబం అనిల్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో బస్వాపురం ప్రాజెక్టు కోసం ప్రస్తావిస్తూ 100 కోట్లు కేటాయించాలని కోరినప్పటికీ ముంపు గ్రామాల ప్రజలకు నష్టపరిహారం చెల్లించడానికి 210 కోట్లు కేటాయించాల్సి ఉందని 100 కోట్లతో ఏ రకంగా పరిహారాన్ని అందిస్తారన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో 500 కోట్లను కేటాయించి పనులను పూర్తి చేసి మూసీ కాలుష్యం నుండి విముక్తి కల్పించేందుకు బస్వాపురం ప్రాజెక్టును నింపి ప్రజలకు సాగునీటి అందించాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మూసీ ప్రక్షాళనతోపాటు బస్వాపురం ప్రాజెక్టు నిధుల కేటాయింపు పై స్పష్టత నివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా చెబుతున్న మాటలకు చేస్తున్న పనులకు ఎక్కడ పొంతన లేకుండా ఉన్నదని వెంటనే నిధుల కేటాయింపు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిపిఎం భవిష్యత్తు కార్యాచరణ ను ప్రకటిస్తుందని ప్రజాభవన్ ముట్టడిని నిర్వహిస్తామని హెచ్చరించారు అదేవిధంగా సహకార సంఘాల కు ఎన్నికలను నిర్వహించాలని నామినేటెడ్ చేసుకొని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే రైతుల నుండి తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎన్నికలను నిర్వహించకుండా ప్రభుత్వం చేస్తున్న అనాలోచిత నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని అదేవిధంగా సహకార సంఘాల సొసైటీల చైర్మన్ ల ఎంపికలో రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, మొగిలిపాక గోపాల్, దుబ్బ లింగం, కవిడే సురేష్, బూడిద మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే

# కాంట్రాక్టర్లపై చర్యలు




### హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి:** హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య లతో కలిసి ఈ సమీక్ష నిర్వహించారు.

అనంతరం అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గం లో పంచాయతీ రాజ్ శాఖల లో చేపడుతున్న ఏంజిఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్, బి టి రోడ్, హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడి టాయిలెట్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్ రిపైర్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, కింద సీసీ రోడ్స్, జీపి బిల్డింగ్, అంగన్వాడి సెంటర్స్, వివిధ రహదారుల నిర్మాణంలో ఉన్నవి పూర్తి చెయ్యాలని అలాగే పనులు మొదలు కానివి ప్రారంభించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కాంట్రాక్టర్ లు వేగంగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం కింద చేపట్టిన పి ఎచ్ సి ల మేజర్ మైనర్ రిపేర్లు వేగంగా పూర్తి చెయ్యాలని,అర్ అండ్ బి శాఖ అధికారులు చేస్తున్న రోడ్ నిర్మాణాలు పూర్తి చెయ్యాలి. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ నిర్మాణంలో ఎలక్ట్రిసిటీ స్తంభాలు, చెట్లు నరకడం తొలగించడం పనులు పలు శాఖల సమన్వయంతో పూర్తి చేసి రోడ్ నిర్మాణ పనులు మొదలవ్వాలి ఆదేశించారు.

మున్సిపల్ లో జంక్షన్ డెవలప్మెంట్, ఎల్లమ్మచెరువు వెళ్ళేందుకు రోడ్ నిర్మాణం, అర్చులు, సుందరీకరణ పనులు ఇతరత్ర పనులు నిర్ణిత కాలం లో పూర్తి చేయాలని ఆదేశించారు.

నేషనల్ హైవే సిద్దిపేట-ఎల్కతుర్తి 85% రోడ్ పనులు పూర్తి చేశామని పందిళ్ళ టోల్ ప్లాజా నిర్మాణం, బస్వాపూర్ ఫారెస్ట్ క్లియరెన్స్ చేసుకుని రోడ్ నిర్మాణం, రోడ్ వెంబడి గల పలు విగ్రహాల తొలగింపుకు ఆయా గ్రామాల సర్పంచ్, సెక్రటరీ లను కలిసి అందరి సమక్షంలో రోడ్లపై నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి.

విద్యుత్ శాఖ ఆయా గ్రామంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణం పూర్తి చెయ్యాలని తెలిపారు. గౌరవేల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో చేపడుతున్న మిషన్ భగీరథ పనులు నిర్ణిత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయిల్ ఫామ్ సాగు గూర్చి మీకు ఇచ్చిన టార్గెట్ ను తప్పనిసరిగా పూర్తి చెయ్యాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు.

# కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల బస్సు బోల్తా

### తల్లిదండ్రుల్లో ఆవేదన, ఆగ్రహ జ్వాలలు.

### ఇద్దరు విద్యార్థులకు త్రీవ గాయాలు కాగా,మరికొందరికి స్వల్ప గాయాలు.

### ఒక విద్యార్థిని పరిస్థితి విషమం ప్రైవేట్ హాస్పటలకి తరలింపు



**భద్రాద్రి కొత్తగూడెం,అక్షిత ప్రతినిధి.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన కేఎల్ఆర్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల బస్సు అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణసాగర్ అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది.మణుగూరు నుంచి పాల్వంచ వైపు ఇంజనీరింగ్ విద్యార్థులతో వెళ్తున్న బస్సు అటవీ ప్రాంతానికి చేరుకున్న సమయంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఒక్కసారిగా రోడ్డుపక్కకు బోల్తా పడినట్లు తెలుస్తోంది. ప్రమాదం సమయంలో బస్సులో సుమారు 50 నుంచి 60 మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నారని సమాచారం.ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా, మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు, రహదారిపై ప్రయాణిస్తున్న వారు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన విద్యార్థులను 108 అంబులెన్స్ల ద్వారా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన ఒక విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో ఉన్న విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. రక్తస్రావంతో ఉన్న విద్యార్థులను చూసి ప్రత్యక్ష సాక్షులు కలచివేయబడ్డారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో భారీ విషాదం తప్పింది.అయితే ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆవేదన, ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. రోజూ ప్రమాదకర అటవీ మార్గాల్లో, సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా బస్సులు నడుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది.రోజువారీగా మణుగూరు, అశ్వాపురం తదితర ప్రాంతాల నుంచి విద్యార్థులను ఎక్కించుకొని పాల్వంచలోని కేఎల్ఆర్ ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలకు బస్సు రాకపోకలు కొనసాగుతుండగా ఈ ప్రమాదం జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది.బస్సు ప్రమాదానికి గల కారణాలపై సంబంధిత అధికారులు దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్ నిర్లక్ష్యం, రోడ్డు పరిస్థితులు, వాహన భద్రతా ప్రమాణాలు వంటి కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం.

# కార్యకర్తల్లో కదనోత్సాహం నిండి ఉండాలి

### ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** మున్సిపాలిటీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేట మున్సిపాలిటీ ప్రజాప్రతినిధుల ఎంపికకు ఎన్నికకు జరగనున్నందున శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పార్టీ నాయకులు,కార్యకర్తల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రజా సంక్షేమాభివృది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే సూర్యాపేటకు న్యాయం సాద్యం అవుతుందనే నినాదంతో ఎన్నికల్లోకి వెళ్లాలని సూచించారు. సూర్యాపేట మున్సిపల్ కౌన్సిలర్ల ఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీ తరపున ఒక్కోక్క వార్డుకు సుమారు పది మంది చొప్పున పోటీ పడుతున్నారని చెప్పారు. అయినప్పటికీఅర్హులైన అభ్యర్థులు,పార్టీ కోసం అంకితభావంతో పని చేసే వారికి టికెట్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.పార్టీ టికెట్ రాని వాళ్ళు టికెట్లు వచ్చిన అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయాలి



తప్ప పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే మాత్రం పార్టీ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సూర్యాపేట మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయాలని, మున్సిపాలిటీ అభ్యర్థుల గెలుపును మన దివంగత నేత,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి అంకితం ఇవ్వాలని కోరారు.పార్టీ నాయకులు ఐకమత్యంతో పని చేయాలని,ప్రతి వార్డులోని సీనియర్ సిటిజన్స్,ఉద్యోగస్తులు మహిళలతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని గెలుపు దిశగా వ్యూహరచన చేయాలని చెప్పారు.వార్డులలో ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధంగా ఉందని ఓటర్ జాబితా పరిశీలించాలని ఓటర్ లిస్టులో పేరు ఉన్నవారు ఏ ప్రాంతంలో నివసిస్తున్నారో ముందస్తుగా తెలుసుకోవాలని సూచించారు.ఈ ఎన్నికల కోసం ప్రతి వార్డులో కో- ఆర్డినేటర్లను నియమిస్తామని,పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య ఆధ్వర్యంలో ఈ కో- ఆర్డినేటర్లు అంతా కలిసి పని చేస్తారని తెలియజేశారు. ఈనెల 5న జిల్లా పార్టీ కార్యాలయంలో దరఖాస్తు పత్రాలను అందజేస్తామని,ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ వార్డులకు పోటీ చేసినట్లయితే వార్డుకు ఒక దరఖాస్తు చొప్పున సమర్పించాలని చెప్పారు.ప్రతి వార్డు ఒక సోషల్ మీడియా విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని,ఎప్పటికప్పుడు ఆయా గ్రూపులలో సమాచారాన్ని అందించాలని తెలిపారు.ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్,రాష్ట్ర అధికార ప్రతినిధి చకీలం రాజేశ్వర్ రావు,పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వెంకట్ రెడ్డి



**మోటకొండూర్ /అక్షిత న్యూస్:** ఇటీవల లారీ ప్రమాదంలో కాలు విరిగి దిల్ సుఖ్ నగర్ లోని సాయి సంజీవిని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కొండాపురం గ్రామానికి చెందిన మగ్రి బిక్షపతిని శుక్రవారం మోట కొండూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొండాపురం సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డి పరామర్శించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు 10.000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసి త్వరలో కోలుకునే విధంగా చికిత్స అందించాలని వైద్య సిబ్బందిని కోరారు..

## ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



**యాదాద్రి భువనగిరి /అక్షిత న్యూస్:** జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలను కలెక్టర్ హనుమంత రావు తెలియజేశారు. శుక్రవారం ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం అయిన సందర్భంగా.... వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి సిబ్బంది కలెక్టర్ ని కలిసి పేద విద్యార్థులకు అవసరమగు బుక్స్, పెన్, దుప్పట్లు వంటి వస్తువులను కలెక్టర్ కి అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తోడ్పాటు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులకు,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నందికొండలో ఘనంగా రఘువీర్ జన్మదిన వేడుకలు

### విఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు





**నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. తమ అభిమాన నాయకుని జన్మదినాన్ని పురస్కరించుకొని వి ఆర్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, రాజా ప్రసాద్(వైన్స్) ముఖ్యఅతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి టోర్నమెంట్‌లు దోహదపడతాయని పేర్కొన్నారు. కుందూరు రఘువీర్ రెడ్డి ప్రజాసేవా దృక్పథాన్ని గుర్తుచేస్తూ, ఆయన జన్మదినోత్సవాన్ని క్రీడా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు.

ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. టోర్నమెంట్ అంతటా క్రీడాస్ఫూర్తి, స్నేహభావం, ఐక్యత ఉట్టిపడేలా కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఈర్ల రాంబాబు, రామకృష్ణారెడ్డి, మద్దూకూరి రాంబాబు, ఓబీసీ నాయకులు జంగయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నల్గొండ జిల్లా ప్రగతికి కృషి

### పథకాల అమలు పారదర్శకంగా జరగాలి
### క్షేత్రస్థాయిలో అందరికి న్యాయం చేయాలి
### కలెక్టర్ చంద్రశేఖర్





**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో భాగస్వాములై జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది,



వివిధ ఉద్యోగ సంఘాలు,రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. జిల్లా అధికారులు జిల్లా, మండల, గ్రామస్థాయిలో అందరినీ సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా అమలు చేయాలని కోరారు. పథకాల అమలులో క్షేత్రస్థాయిలో అందరికీ న్యాయం జరిగేలా చూడాలని, అప్పుడే జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అన్నారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా రవాణా కమిషనర్ వాణి, తదితరులు ఉన్నారు.

కాగా విద్యార్థులకు ఉపయోగపడేలా జిల్లా అధికారులు, సిబ్బంది, గజిటెడ్, టీఎన్జీవో, రెవెన్యూ సర్వీసెస్, ట్రాన్స్పోర్ట్ తదితర సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు నోట్ బుక్కులు, పెన్నులు, దుప్పట్లు, పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేక్‌ను కట్ చేశారు. అంతేకాక వివిధ ఉద్యోగ సంఘాల నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరించారు.

## కోపరేటివ్ సొసైటీలో నామినేటెడ్ విధానాన్ని రద్దు చేసి సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

### మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్



**అక్షితన్యూస్ మునగాల :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కోపరేటివ్ సొసైటీలలో ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ ద్వారా పదవులు భర్తీ చేయడానికి వెంటనే ఉపసహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు

శుక్రవారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్లో జరిగిన సిపిఎం మండల విస్తృతస్థాయి సమావేశం చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కోపరేటివ్ సొసైటీల నిర్వీర్యం చేయటం కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తుందని ఆయన విమర్శించారు ఇప్పటికే అనేక సహకార సంఘాలు రాష్ట్రంలో అవినీతిలో కూలిపోయాయని ప్రభుత్వ కనీసం పట్టించుకోవట్లేదు అని ఆయన విమర్శించారు. అనేక సంవత్సరాల క్రితం ఏర్పడిన సహకార సంఘాలు నామినేటెడ్ పదవులతో రైతులకు మరింత నష్టం జరుగుతుందని ఆయన విమర్శించారు సహకార సంఘాల్లో నామినేటెడ్ విధానాన్ని రద్దు చేసి సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చులకూర స్వరాజ్యం షేక్ సైదా సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మండల కమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న అనంతు గురవయ్య తుమ్మ సతీష్ ఆడ రామకృష్ణారెడ్డి బట్టు నాగయ్య తదితరులు పాల్గొన్నారు కృష్ణారెడ్డి నరసయ్య సీతారాములు ఆరే రామకృష్ణారెడ్డి బట్టు నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని కాపాడుకుందాం

### జీ రాంజీ పథకాన్ని వ్యతిరేకిద్దాం
### మల్లు నాగార్జున రెడ్డి



**అక్షిత న్యూస్ మునగాల:** మునగాల 2005లో వామపక్షాల ఒత్తిడితో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి మోడీ సర్కార్ జి రాంజీ పేరుతో నూతన చట్టం తెచ్చిందని ఇది ప్రజా వ్యతిరేకమైన చట్టమని దాని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల ముందు ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మునగాల మండల కేంద్రంలో కొక్కిరేణి సెంటర్ రోడ్డు నందు మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో జి రాం జి చట్టాన్ని తీసుకురాటం సరైనది కాదని వారు అన్నారు మోడీ అధికారులకు వచ్చిన నాటినుండి వైతాంగ కార్మిక వ్యవసాయ కార్మిక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలు అనుసరిస్తున్నారని వారు అన్నారు గాంధీని హత్య చేసిన గాడ్సే పేరుతో జీ రామ్ జీ చట్టాన్ని తీసుకురాటం అన్యాఉపాధి హామీయం అని ఆయన విమర్శించారు దేశ ప్రజలందరూ ఐక్యమై మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు సిపిఎం మండల కార్యదర్శి గురు శ్రీరాములు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చులకూర స్వరాజ్యం షేక్ సైదా మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య. సీనియర్ నాయకుల మీద మాట్లాడి వెంకటేశ్వరరావు వీరబోయిన వెంకన్న అనంత గురువయ్య తుమ్మ సతీష్ సోమపొంగు నరసయ్య ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు మామిడి గోపయ్య సోమపంగు జానయ్య బట్టు నాగయ్య అరె రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు